


మన
# ప్రజా శక్తి
తెలుగు దిన పత్రిక
ప్రజా గళమే ..మా కలం

**విలేకర్లు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

అనుభవం, కొత్తవారు, ఆసక్తిగలవారు **90303 20743** లో సంప్రదించగలరు

సంపుటి : 01 | సంచిక: 01 | బుధవారం, 01 అక్టోబర్ 2025 | ఎడిటర్ : మెరుగు భరత్ కుమార్ | పేజీలు : 4

## ఆలమట్టిపై కేటీఆర్‌వి
# పిచ్చి మాటలు

**ఆలమట్టిపై కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ విమర్శ**



- ప్రాజెక్టు ఎత్తు పెంపును ఎట్టిపరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని స్పష్టీకరణ
- న్యాయపోరాటం కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తామని వెల్లడి
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్30,**
రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండు కీలక అంశాలపై దృష్టి సారించింది. ఓవైపు ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును న్యాయపరంగా అడ్డుకునేందుకు సిద్ధమవుతూనే, మరోవైపు రాష్ట్ర రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో చర్చలకు ఉపక్రమించింది. ఈ రెండు అంశాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు.ఆలమట్టి ప్రాజెక్టుపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే పిచ్చి మాటలు మాట్లాడుతూ, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని గుర్తుచేశారుట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు ఎత్తు పెరగకుండా అడ్డుకుంటామని, ఇందుకోసం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నామని తెలిపారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు వెల్లడించారు.





## గాజా శాంతికి
# ట్రంప్ ప్లాన్

- గాజా యుద్ధం ముగింపునకు ట్రంప్ 20 సూత్రాల ప్లాన్
- ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోదీ
- హమాస్ ఒప్పుకుంటే 72 గంటల్లో బందీల విడుదల
- తిరస్కరిస్తే ఇజ్రాయెల్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని ట్రంప్ హెచ్చరిక

- గాజాలో తాత్కాలిక ప్రభుత్వం, అంతర్జాతీయ పర్యవేక్షణ
- ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మద్దతు

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపాదన పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలిక శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.మంగళవారం వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "గాజా వివాదాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమగ్ర ప్రణాళికను మేం స్వాగతిస్తున్నాం



## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో
# భారీ పేలుడు

- పారామిలిటరీ దళాలపై బాంబు దాడి
- 13 మంది మృతి, 32 మందికి పైగా గాయాలు
- దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు గాలింపు

**సెప్టెంబర్30,**
పాకిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పారామిలిటరీ దళాలపై జరిగిన ఈ బాంబు దాడిలో కనీసం 13 మంది మృతి చెందగా, 32 మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాలోని ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన వెంటనే కాల్పుల మోత కూడా వినిపించింది.

## సినీ ప్రముఖులతో హైదరాబాద్ సైబర్ క్రైమ్
# పోలీసుల కీలక భేటీ


**భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయబోమని హీరోల నిర్ణయం**

- పైరసీ ముఠాల వెనుక బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల హస్తం
- రిలీజ్‌కు ముందే సర్వర్ నుంచి హెచ్‌డీ ప్రింట్ల చోరీ
- సైబర్ భద్రతను పెంచుతామని డిజిటల్ సంస్థల హామీ
- భేటీకి హాజరైన చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, దిల్ రాజు

**హైదరాబాద్,సెప్టెంబర్ 30**
తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూరుస్తున్నారనే చేదు నిజం వారిని తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని



టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది.ఇటీవల భారీ పైరసీ ముఠాలను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసేందుకు మంగళవారం నగరంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.




## రాబోయే పదేళ్లలో
# భారీ మార్పులు

- మున్ముందు ఉద్యోగాల స్వరూపంలో పెను మార్పులు
- అమెరికా లేబర్ స్టాటిస్టిక్స్ నివేదికలో కీలక విషయాల వెల్లడి
- ఆటోమేషన్ దెబ్బకు క్యాషియర్, ఆఫీస్ క్లర్క్ ఉద్యోగాలకు ముప్పు

**సెప్టెంబర్30**
సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఉద్యోగాల స్వరూపం కూడా సమూలంగా మారిపోతోంది. కొన్ని రకాల పనులకు మనుషుల అవసరం తగ్గుతుండగా, మరికొన్ని కొత్త రంగాల్లో అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. రానున్న దశాబ్ద కాలంలో (2024-2034) ఉద్యోగ మార్కెట్లో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి.

# త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు..

- ఓటు వేయనున్న 3.99 లక్షల మంది ఓటర్లు
- నియోజకవర్గంలో 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 95 మంది విదేశీ ఓటర్లు
- 2,07,382 మంది పురుష ఓటర్లు, 1,91,593 మంది మహిళా ఓటర్లు

**హైదరాబాద్,సెప్టెంబర్30**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. మంగళవారం ప్రచురించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఈ నియోజకవర్గంలో 3,99,000 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో 2,07,382 మంది పురుష ఓటర్లు, 1,91,593 మంది మహిళా ఓటర్లు, 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ నియోజకవర్గంలో ప్రతి 1,000 మంది పురుషులకు 924 మంది మహిళలు ఉన్నారు.ఓటర్లలో 18-19 ఏళ్ల వయస్సు



ఉన్నవారు 6,106 మంది, 80 ఏళ్లు పైబడిన వారు 2,613 మంది, 1,891 మంది వికలాంగులు ఉన్నారు. దివ్యాంగుల ఓటర్లలో 519 మంది దృష్టి లోపం ఉన్నవారు,

# ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్
- తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ

**హైదరాబాద్,సెప్టెంబర్30**
ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ



సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:**

మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల దుర్గా మాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రాసన వితరణ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో విరజిల్లాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయక దేవాలయంలో చండీహోమం



**మిర్యాలగూడ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:**

దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ పట్టణం విద్యానగర్లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో మంగళవారం 9వ రోజున దుర్గాదేవి అలంకారం అమ్మవారికి త్రికాల పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేకించి వేద పండితులచే చండీ హోమం విశేషంగా... అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు కేఎల్ అండ్ మూర్తి పులి కృష్ణమూర్తి శర్మ తెలియజేశారు.

## ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల గ్రామపంచాయతీ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



**మిర్యాలగూడ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:**

స్థానిక సంస్థలను బలోపేతం చేసే గ్రామపంచాయతీ జెడ్పిటిసి/ఎంపీటీసీ లకు అక్టోబర్ 9 వ తారీకు నుండి నిర్వహించబోయే ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎస్వి గార్డెన్స్ మిర్యాలగూడ నందు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ తహసిల్దార్ సురేష్ లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన ఏర్పాటు చేసుకొని ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే నిర్వహిస్తున్నామని దీనిని అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని, బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన ఫారం-25 (బ్యాలెట్ పేపర్ అకౌంట్) పిఓడైరీ, పి ఓ డిక్లరేషన్ లను పూరించడం,వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేటట్లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రాఘవరావు,ఎంఈఓ బాలు జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి మండల పరిషత్ సూపరింటెంట్ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

మనీలా: సెంట్రల్ ఫిలిప్పీన్స్‌ను( కుదిపేసిన 6.9 తీవ్రతతో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య 31కి చేరుకుంది. 140 మందికి పైగా గాయపడ్డారు. కూలిపోయిన భవనాల వద్దకు సహాయకులు చేరుకునే కొద్దీ ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు బుధవారం హెచ్చరించారు. దాదాపు 90,000 మంది జనాభా కలిగిన తీరప్రాంత నగరమైన బోగోకు ఈశాన్యంగా 17 కిలోమీటర్ల (10 మైళ్ళు) దూరంలో భూకంప కేంద్రం ఉందని

# గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి





**- నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం**

**- జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి**

**నల్లగొండ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:**

గ్రామపంచాయతీ ,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు.ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డిఈఓ బిక్షపతిని ఆదేశించారు.ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వ వద్దని ఆమె ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు,శాఖల ద్వారా నిర్వహించే ఇతర పనులను సైతం ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా నోడల్ అధికారుల వారిగా వారు చేయవలసిన విధులపై సన్నద్ధతను,కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి చెక్ లిస్ట్ ను రూపొందించుకోవాలని ,ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించి అన్ని కేటగిరీలలో పూర్తి వివరాలతో డేటాను వెంటనే సమర్పించాలని, 20 శాతం ఉద్యోగులు రిజర్వులో ఉండేలా చూడాలని, పోలింగ్ పర్సనల్ కు సంబంధించిన అంశాలన్నీ ముందే చూసుకోవాలని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ లు అందరికీ శిక్షణ ఇవ్వాలని,ఎన్నికల సామాగ్రీ ని సామాగ్రి నోడల్ అధికారి ముందే తనిఖీ చేసుకోవాలని ,నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పన ,కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి వాటిపై సంబంధిత నోడల్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎన్నికల అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి





**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:**

ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పిటిసి,ఎంపీటిసి,గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటుచేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని,ఎన్నికల నియమ,నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని,పిఓ హాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు.పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని,అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు.పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలన్ని ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్మెంట్ పూర్తిగా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు.ఎన్నికలకు సంబంధించిన స్టాట్యుటరీ ,నాన్ స్టాట్యుటరీ సామాగ్రి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి చెక్ లిస్టులను ఏర్పాటు చేసుకొని చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ ను సరిపోల్చుకోవాలని చెప్పారు.పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు.ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని,లేనట్లయితే ఎన్నికల నియమ,నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికలు సవ్యంగా జరిగేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి





**-మున్సిపాలిటీలో ఎన్నికల కోడ్ లేదు**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లపై రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు.జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతిపాదించడం జరిగిందని , మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18 , రెండవ విడతన చండూరు ,మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదించగా, మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు, రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పార్టీల ఏజెంట్లు పోలింగ్ స్టేషన్లోనికి ఉదయం 6 గంటలకు వెళ్లాలని తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించమని,మున్సిపాలిటీలలో ఎన్నికల కోడు అమలులో లేదని,అట్టి ఏరియాలో అభివృద్ధి పనులు అధికారులతో నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో కొత్తగా ఎటువంటి పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, గ్రౌండింగ్ వంటివి ఉండవని తెలియపరిచారు. తాగునీరు,విద్య వైద్యం కు సంబంధించి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు.ముఖ్యంగా ప్రార్థనా మందిరాల లోకి ఎటువంటి పార్టీ జెండాలతో ప్రవేశం లేదని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారాన్ని, అసత్య ప్రచారాన్ని ప్రసారం చేసినచో డిపిఆర్ఓ ద్వారా తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ ప్రకారం ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీలు పర్మిషన్ లేకుండా చేయరాదని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. 48 గంటలు ముందే ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలని, రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా జిల్లా పాలన యంత్రంగానికి సహకరించాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, సిపిఐఎం తరఫున నర్సిరెడ్డి ,బిజెపి నుండి లింగస్వామి, బిఎస్పీ నుండి యాదగిరి, ఆమ్ఆద్మీ పార్టీ నుండి అహ్మద్, అద్దంకి రవి, బీఎస్పీ నుండి భీం ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

మన ప్రజాశక్తి తెలుగు దిన పత్రిక

## అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున మటన్ షాపులు మూసివేయాలి

**- మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్**



**మిర్యాలగూడ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:** అక్టోబర్ 2 న మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో మటన్,చికెన్,చేపలు షాపులను బంద్ చేయాలి అని మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ అన్నారు.ఇట్టి విషయమై పట్టణంలోని మటన్, చికెన్ చేపలు, హోటల్స్, బార్స్, రెస్టారెంట్ వారికీ నోటీసులు జారీ చేయుట జరిగింది అన్నారు. కావున సంబంధిత షాపుల యజమానులు ఎవరు ఆయినమటన్,చికెన్,చేపలు అమ్మిన తగు చర్యలు తప్పవు.

## ఆధునిక సాంకేతికతతో భారీ రిగ్గింగ్

కర్ణాటక, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలకు సంబంధించి వెలువడుతున్న ఆరోపణల తీరు చిత్రవిచిత్రంగా ఉంది. ఈ వ్యవహారం కర్ణాటక లోని అలంద్ నియోజకవర్గంలో మొదలైంది. ఆన్‌లైన్‌లో ఫారం 7 ద్వారా ఓటర్ల తొలగింపును కోరుతూ 2022 డిసెంబర్‌లో 6018 అభ్యర్థనలు అందాయి. ఈ మొత్తం వ్యవహారం సందేహాస్పదంగా మారింది. ఎన్నికల సంఘం తనంతట తానుగా ఈ వాస్తవాలను వెల్లడించలేదు. మూడేళ్ల తర్వాత బట్టబయలైన ఈ వ్యవహారం గురించి పదే పదే ఆరోపణలు వస్తున్నా, ఆఖరుకు ఈ నెలలో మరోసారి సదరు ఆరోపణలను లేవనెత్తినా ఎన్నికల సంఘం తొలుత ఇవన్నీ నిరాధారమైనవని కొట్టి పడేసింది. ఆ తర్వాత కర్ణాటక ఎన్నికల సంఘం ముఖ్యాధికారి ఇందులో 24 మాత్రమే వాస్తవమైనవి, మిగిలిన 5,994 దరఖాస్తులు మోసపూరితమైనవని ప్రకటించాక కేంద్ర ఎన్నికల సంఘానికి జరిగిన తప్పు ఒప్పుకోక తప్పింది కాదు. బ్లాక్ స్థాయి అధికారుల ప్రాథమిక విచారణానంతరం ఈ విషయమై ఎన్నికల అధికారి కల్బుర్గి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు.కర్ణాటక లోని అలంద్ శాసనసభా నియోజక వర్గంలో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్ర లోని రాజురా శాసనసభా నియోజకవర్గంలో ఓట్ల చేర్పు ఏ ఒక్క వ్యక్తో చేసిన పని కాదు. ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఏదైనా కంపెనీ గానీ, కాల్ సెంటర్ గానీ ఈ అవకతవకలకు పాల్పడి ఉండొచ్చని తెలుస్తున్నది. ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఎంపిక చేసిన కేంద్రాలలోని ఓటర్ల జాబితాలో సీరియల్ నంబర్ 1 నుండి తొలగింపుకుగానీ చేర్పుకు గానీ అభ్యర్థనలు నమోదు చేశారు. ఇదంతా పక్కా ప్రణాళిక ద్వారా చేసిన వ్యవహారమే అనడానికి బలమైన ఆధారాలున్నాయి.అలంద్‌లో ఇద్దరు దరఖాస్తుదారులు ఫారం 7 సమర్పిస్తూ ఓటర్ల జాబితా నుండి తమ పేర్లు తొలగించమని పెట్టుకున్న దరఖాస్తులను ఎన్నికల సంఘం తిరస్కరించింది. అంటే ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా కానీ రాజకీయ ప్రయోజనాలతోనే ఇందుకు ఒడిగట్టారని స్పష్టం అవుతున్నది. ఓట్ల తొలగింపుకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసిన దరఖాస్తులలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఫోన్ నంబర్లను పేర్కొన్నారు. ఇదంతా ఎంపిక చేసుకున్న పోలింగ్ కేంద్రాల లక్ష్యంగా మారుమూల ప్రాంతం నుండి నడిపించారని అర్ధమవుతున్నదిఈ అక్రమాలకు పాల్పడిన వారి కోసం కర్ణాటక సిఐడి విచారణ చేపట్టింది. జనవరి 16న సిఐడి కర్ణాటక ముఖ్య ఎన్నికల అధికారికి ఒక లేఖ రాస్తూ 'మా విచారణలో ఎన్నికల ప్రధానాధికారి ఈ దరఖాస్తులు నమోదు చేసిన ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐ.పి) లాగ్ వివరాలు ఇచ్చింది కానీ ఐ.పి గమ్యస్థానం వివరాలు గానీ, పోర్టు గమ్యస్థానం వివరాలు గానీ ఇవ్వలేదు. కాబట్టి ఆ వివరాలు అందించాల్సింది'గా కోరింది. ఓటర్ల జాబితాలో అక్రమాలకు ప్రయత్నించిన వారి ఉనికి, ఆవాస ప్రాంతం కనుక్కోవడానికి ఈ వివరాలు చాలా అవసరంఎన్నికల సంఘం ఈ వివరాలు అందచెయ్యని పక్షంలో అలంద్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిన పెద్ద తలకాయ (అది వ్యక్తి కావచ్చు, సంస్థ కావచ్చు, ఏ కాల్ సెంటరో కావచ్చు) ఎవరనేది బట్టబయలు చెయ్యలేరు.కర్ణాటక సిఐడి 18 నెలలలో 18 అభ్యర్థనలు పంపినా ఎన్నికల సంఘం ఇప్పటి వరకు ఆ వివరాలు ఇవ్వలేదు. తొలుత కేవలం ఆరోపణలనుకున్నవి అక్రమాలేనని స్పష్టం అవుతున్నది. ఇదంతా ఒక పథకం ప్రకారం చేపట్టిన చర్యే అని కూడా స్పష్టం అవుతున్నది.కర్ణాటక ఎన్నికల సంఘం ప్రధానాధికారి వివరణను అనుసరించి అలంద్ లోని 10 పోలింగ్ కేంద్రాలలో ఓట్ల తొలగింపుకు పెట్టుకున్న దరఖాస్తులలో 5,994 ఫోర్జరీవే అని తెలియ వస్తుంది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఈ మోసాన్ని గురించి బ్లాక్ స్థాయి అధికారులను హెచ్చరించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయించారు.ఈ మొత్తం వ్యవహారం అనేక ప్రశ్నలను రేకెత్తిస్తున్నది: ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ ద్వారా ఫారం 7 సమర్పించి ఓటు తొలగించమని వచ్చే అభ్యర్థనలను బ్లాక్ స్థాయి అధికారులు పర్యవేక్షించే ప్రక్రియ ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరుగుతుందా లేదా? మన దేశ ప్రజాస్వామ్యాన్ని ఇంత పచ్చిగా నీరుగార్చేందుకు ప్రయత్నించడం ద్వారా ఎవరికి లబ్ధి చేకూరనున్నది? ఓటర్ల జాబితాలో అవకతవకలు చేయడానికిగాను వ్యక్తులు, కంపెనీలు ఆటోమాటిక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నాయా? అవకతవకలు జరిగాయనేందుకు ప్రాథమికంగా విశ్వసనీయమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం మొదటి నుండీ ఈ ఆరోపణలను ఎందుకు తోసిపుచ్చుతూ వచ్చింది? ఇది దేశవ్యాప్తంగా జరుగుతున్నదా? ఓటర్ల జాబితాలో అక్రమాల గురించి ఒకటొకటిగా అనేక ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టే సామర్థ్యాన్ని సంతరించుకోవాలనే ఆలోచన ఎన్నికల సంఘానికి ఉన్నట్లా? లేనట్లా? ఎన్నికలలో సమ న్యాయం దక్కడం లేదన్న ఆందోళన నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో పౌరులను విశ్వాసంలోకి తీసుకుని ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్నదా? లేదా?అత్యున్నత స్థాయి జుడిషియల్ కమిషన్‌ను నియమించడం ద్వారా స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించడం కానీ, అన్ని రాజకీయపక్షాల ప్రతినిధులు, ఎన్నికల రంగ నిపుణులతో కూడిన కమిటీతో పారదర్శకంగా విచారణ జరిపించడానికి కాని ఎన్నికల సంఘం సిద్ధపడాలి. స్వయం ప్రతిపత్తిగల సంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం విశ్వసనీయత నేలబారుకు చేరింది. మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి రాజ్యాంగం లోని 324, 326 అధికరణాల స్ఫూర్తితో సమ్మిళిత, సార్వజనీన ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.కర్ణాటక ఎన్నికల సంఘం ప్రధానాధికారి వివరణను అనుసరించి అలంద్ లోని 10 పోలింగ్ కేంద్రాలలో ఓట్ల తొలగింపుకు పెట్టుకున్న దరఖాస్తులలో 5,994 ఫోర్జరీవే అని తెలియ వస్తుంది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఈ మోసాన్ని గురించి బ్లాక్ స్థాయి అధికారులను హెచ్చరించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయించారు.ఈ మొత్తం వ్యవహారం అనేక ప్రశ్నలను రేకెత్తిస్తున్నది: ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ ద్వారా ఫారం 7 సమర్పించి ఓటు తొలగించమని వచ్చే అభ్యర్థనలను బ్లాక్ స్థాయి అధికారులు పర్యవేక్షించే ప్రక్రియ ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరుగుతుందా లేదా? మన దేశ ప్రజాస్వామ్యాన్ని ఇంత పచ్చిగా నీరుగార్చేందుకు ప్రయత్నించడం ద్వారా ఎవరికి లబ్ధి చేకూరనున్నది? ఓటర్ల జాబితాలో అవకతవకలు చేయడానికిగాను వ్యక్తులు, కంపెనీలు ఆటోమాటిక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నాయా? అవకతవకలు జరిగాయనేందుకు ప్రాథమికంగా విశ్వసనీయమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం మొదటి నుండీ ఈ ఆరోపణలను ఎందుకు తోసిపుచ్చుతూ వచ్చింది? ఇది దేశవ్యాప్తంగా జరుగుతున్నదా?

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి



**- జూలకంటి రంగారెడ్డి**

**మిర్యాలగూడ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:** జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండాకు ప్రజలు మద్దతు నిలవాలని సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకున్నట్లైతే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. నిరంతర ప్రజలకు అందుబాటు నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం నిర్వహించే ఎర్రజెండాకు ఎన్నికల్లో ప్రజలు మద్దతు నిలిచి అత్యధిక స్థానాలకు గెలిపించాలని కోరారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన రిజర్వేషన్ కేటాయింపు లో అవకతవతలు జరిగాయని, వాటిని సవరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. రైతులు పడుతున్న కష్టాలను వెంటనే తీర్చాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వినోద్ నాయక్,శశిధర్ రెడ్డి, రొంది శ్రీనివాస్, రేమిడాల పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, బావాండ్ల పాండు, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, జటంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు





**- జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**నల్లగొండ,మన ప్రజాశక్తి సెప్టెంబర్ 30:** విజయదశమి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జిల్లా యస్పి ఆకాంక్షించారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో జిల్లా యస్.పి ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు.అనంతరం ఎం.టి. విభాగం వద్ద వాహనాల పూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,యస్బి సిఐ రాము, టూ టౌన్ సీఐ రాఘవరావు,ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, ఆర్ఐలు సంతోష్,సూరపు నాయుడు,శ్రీను,హరిబాబు,ఆర్ఎస్ఐలు కల్యాణ్ రాజ్,రాజీవ్,అఖిల్,సాయి రామ్, సంతోష్,శ్రావణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రేస్, బిఆర్ఎస్‌లలో వర్గ పోరు

**- పండగల ముందు అభ్యర్థులకు ఖర్చు భయం**

**- బీజెపీ లో సైతం తీవ్ర పోటీ కాంగ్రేస్ పార్టీకి ప్రెస్టేజ్ సవాల్**


**- ఆప్యాయత పలకరింపులు కుల సమీకరణలపై దృష్టి**



స్థానిక సంస్థల షెడ్యూల్ రావడంతో పల్లెల్లో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ ల పదవీకాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన సాగుతుంది. అప్పటి నుండి పంచాయతీ కార్యదర్శుల ఆద్వర్యంలోనే పాలన కొనసాగుతుంది. దీంతో గ్రామాలలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం లేకపోవడంతో పాలన ఆటకె క్కింది.స్థానిక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. ఎట్టకేలకు ఎన్నికలకు ముహూర్తం ఖరారు కావడంతో ప్రజ లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆశావహు ల్లో సైతం పోటికి సై అంటున్నారు. ఎంపిటిసి ఎన్నికలు రెండు దశలలో, సర్పంచ్ ఎన్నికలు మూడు దశలలో అక్టోబర్ 09 నుండి నవంబర్ 11వరకు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అక్టోబర్ 02న దసరా, 21న దీపావళి రెండు పండుగలు ఎన్నికల సమయంలో వస్తున్నాయి.ఖర్చు విషయంలో పోటీ చేసే అభ్యర్థుల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయి. ఎన్నికలంటేనే ఖర్చుతో కూడిన వ్యవహారం. అందులో పండుగుల సమయంలో ఎన్నికలు రావడంతో పోటీదారు లలో భయం నెలకొనగా, ప్రజలు మాత్రం సంతోషంలో ఉన్నారు.మరో పక్క ఎక్కువ శాతం సీట్లు రిజర్వేషన్ కోటా కింద ప్రకటించడంతో పోటీ చేయాలనుకున్న ఇతరులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పోటీకి అవకాశం వస్తే తప్పకుండా బరిలో నిలిచి పదవిలో కూర్చోవాలని అన్ని ఏర్పాట్లు చేసుకుని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రిజర్వే షన్లు తమకు అనుకూలంగా రాకపోవడంతో వారి ఆశలన్నీ అడిఆశలయ్యాయి. వారందరు అక్టోబర్ 08వ తేదీన హైకోర్టు వెలువరించే తీర్పు పైన ఆశలు పెట్టుకున్నారు.ఎన్నికల తేదీలు ఖరారు కావడంతో జడ్పీటీసీ, ఎంపిటిసి స్థానాలలో పోటీ చేసే కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజెపీ పార్టీలలో అభ్యర్థుల మద్య తీవ్ర పోటి నెలకొంది. కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ బ్లాక్ పరిధి లో నాలుగు మండలాలు ఆమనగల్, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల్ మండలాలు ఉన్నాయి. ఇవి రంగారెడ్డి జిల్లా పరిదిలోకి వస్తాయి. బ్లాక్ మండలాలలో అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి బలంగానే వున్నాయి.ఆమనగల్ మండలం జడ్పీటీసీ, ఎంపీపీ రెండు జనరల్ కాగా, తలకొండపల్లి జడ్పీటీసీ బిసి జనరల్, ఎంపీపీ ఎస్టీ జనరల్, మాడ్గుల జడ్పీటీసీ బీసీ జనరల్, ఎంపీపీ జనరల్, కడ్తాల్ జడ్పీటీసీ బీసీ మహిళ, ఎంపీపీ జనరల్ మహిళలకు కేటాయించారు. ఆమనగల్ మండలం నుండి జడ్పీటీసీ అభ్యర్థులుగా కాంగ్రేస్ నుండి జక్కు అనంతరెడ్డి మాజీ వైస్ ఎంపిపి(మంగళపల్లి), రమణారెడ్డి మాజీ సర్పంచ్ (చెన్నంపల్లి), మంగ్లి రాములునాయక్ (శంకరకొండ తాండ), సత్యం (శెట్టిపల్లి), మంగమ్మ నిట్టనారాయణ మాజీ వైస్ ఏపీపీ (గౌరారం), బిఆర్ఎస్ నుండి అర్జున్ రావ్(శెట్టిపల్లి), మాజీ జడ్పీటీసీ పత్యనాయక్,ఉప్పల వెంకటేశ్ మాజీ జడ్పీటీసీ తలకొండపల్లి, బీజెపీ నుండి విష్ణువర్ధన్ రెడ్డి (మంగళపల్లి), కండె హరిప్రసాద్ మాజీ జడ్పీటీసీ (ఆమనగల్), సింగం శ్రీను(ఆకుతోటపల్లి), తలకొండపల్లి కాంగ్రేస్ నుండి జడ్పీటీసీ గా గుజ్జుల మహేష్(చీపునుంతల), రవీందర్ యాదవ్ (తలకొండపల్లి), బిఆర్ఎస్ నుండి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ (వెల్జాల్), మాజీ ఎంపిపి నిర్మల (జంగారెడ్డిపల్లి), మాజీ జడ్పీటీసీ పద్మ నరసింహా(తలకొండపల్లి), బీజెపీ నుండి జడ్పీటీసీ గా మాజీ సర్పంచ్ బక్కి కుమార్ (చంద్రధన), మాజీ సర్పంచ్ శ్రీనివాసాచారి (రాంపూర్), పద్మ అనిల్,శానమోని పాండు (తలకొండపల్లి), కడ్తాల్ కాంగ్రేస్ నుండి జడ్పీటీసీగా శ్రీనివాస్ గౌడ (మైసిగండి), మాజీ ఎంపీపీ బుగ్గయ్యగౌడ్(ఎక్వాయిపల్లి), కుటుంభాల మద్య పోటి ఉంది.బీజెపీ నుండి మాజీ ఎంపిపి వీరయ్య (కర్కల్ పహడ్), మాడ్గుల నుండి జడ్పీటీసీగా కాంగ్రేస్ నుండి వెంకటేశ్వర్లగౌడ్ (సుద్దపల్లి), బిఆర్ఎస్ నుండి మాజీ సర్పంచ్ జంగయ్యగౌడ్ (మాడ్గుల) పోటి పడుతున్నారు.వీరే కాకుండా మరికొందరు ఆశావాహులు తెరవెనుక ప్రయత్నాలు ప్రారంభించారు. నామినేషన్ల ప్రక్రియ మొదలయ్యే వరకు సమీకరణలు మారుతుంటాయి. పోటీకి ఆశావాహులు ఎక్కువ మంది ఉండడంతో ఆదినాయకులకు అభ్యర్థుల ఎంపిక సవాలుగా మారింది. కాంగ్రేస్, బిఆర్ఎస్‌లలో వర్గ పోర్లు ఉన్నాయి. బీజెపీలో సైతం పోటి తీవ్రంగా ఉంది. నాలుగు మండలాలలో ముడు పార్టీల బలంగానే ఉన్నాయి.



# ఏదో గుర్తుండిపోయే పని-చేయాలి.. ఆకర్షిస్తున్న "రాజాసాబ్" ట్రైలర్



రెబల్ స్టార్ ప్రభాస్, డైరెక్టర్ మారుతి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజాసాబ్" ట్రైలర్ వచ్చేసింది. ఫన్, ఫియర్ తో పాటు వింటేజ్ ప్రభాస్ ను అల్ట్రా స్టైలిష్ గా చూపించిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్ ను ఒక హిప్నాటిస్ట్ ఓ భారీ హవేలీలోకి తీసుకెళ్తడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అక్కడ అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటాయి. దానికి కారణం తాత (సంజయ్ దత్). సైకలాజికల్ గా అన్ని విద్యలు తెలిసి, ప్రేతాత్మలను నియంత్రిస్తూ బ్రెయిన్ తో గేమ్ ఆడుకునే ఆ తాత శక్తిని ఎదుర్కోవడం అసాధ్యం. అబీ దేఖ్ లీజీయే...' అంటూ ఆ దుష్టశక్తిని ఎదుర్కొనేందుకు రాజాసాబ్ గా ఓ విలాసవంతమైన భవంతిలోకి అడుగుపెడతాడు ప్రభాస్. రాజాసాబ్ లుక్ లో ప్రభాస్ మేకోవర్, స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్ వన్స్ మోర్ అనేలా ఉంది. హవేలీలో జరిగిన ప్రతి ఘటన ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా పిక్చరైజ్ చేశారు దర్శకుడు మారుతి.హారర్ ఎలిమెంట్స్ తోపాటు బ్యూటిఫుల్ హీరోయిన్స్ తో ప్రభాస్ చేసిన ఫన్, రొమాంటిక్ సీన్స్ మరో ఆకర్షణగా మారాయి. ముఖ్యంగా ఏదో గుర్తుండిపోయే పనిచేయాలి.. సంచలనమైపోవాలి.. ఏంట్రా ఇలాంటి పనిచేశాడని అందరూ షాకైపోవాలి' వంటి డైలాగులు ఆకర్షణీయంగా ఉన్నాయి

## లక్కీ చాన్స్

'లక్కీ భాస్కర్', 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి సూపర్‌హిట్ సినిమాలతో పాపులారిటీ సంపాదించుకుంది మీనాక్షి చౌదరి. దీంతో వరుస అవకాశాలతో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ఈ సంక్రాంతికి నవీన్ పొలిశెట్టితో కలిసి 'అనగనగా ఒక రాజు' సినిమాతో పలుకరించనుంది. నాగచైతన్య హీరోగా నటిస్తున్న ఆయన 24వ సినిమాలోనూ ఈ భామే హీరోయిన్. అయితే, మీనాక్షికి సంబంధించి ఓ ఆసక్తికర వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ టాలీవుడ్ క్రేజీ బ్యూటీ త్వరలో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి.బాలీవుడ్ యాక్షన్ స్టార్ జాన్ అబ్రహం సరసన 'ఫోర్స్3' చిత్రంలో మీనాక్షి చౌదరి జత కట్టబోతోందట. భావ్ ధూలియా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే మీనాక్షి లుక్ టెస్ట్ పూర్తి కావటం, ఆమెను హీరోయిన్‌గా ఫైనల్ చేయడం చకచకా జరిగిపోయానని టాక్. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకోనున్న ఈ సినిమా కోసం మీనాక్షి ప్రత్యేకంగా శిక్షణ కూడా పొందనుందట.

## తిప్పుకు తిరిగే వయ్యారి..



తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. బై 7పీఎం, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సందీప్ అగరం, అశ్మితారెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకుడు. ఇప్పటికే ఈ మూవీ టీజర్, గ్లింప్స్, టైటిల్ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.నవంబర్ 7న సినిమా విడుదల కానున్న ఈ సినిమా నుంచి ప్రేమగీతం 'వయ్యారి వయ్యారి'ని విడుదల చేశారు. 'వయ్యారి వయ్యారి.. తిప్పుకు తిరిగే ఓ నారీ.. నీ వెనకే నా మనసే పడిపోయె జారి.. సింగారి సింగారి ఒంటరి మదిలోకే దూరి.. నా ప్రాణం మొత్తాన్ని చేశావే చోరీ..' అంటూ సాగుతోందీ పాట.సురేశ్ బొబ్బిలి సమకూర్చిన బాణీకి సనారే సాహిత్యం అందించగా యశ్వంత్ నాగ్, సింధూజ శ్రీనివాసన్ ఆలపించారు.

## 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' నుంచి 'వయ్యారి వయ్యారి..' సాంగ్

తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. బై 7పీఎం, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సందీప్ అగరం, అశ్మితా రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ చుట్టూ ఓ ప్రేమకథ, ఓ వింత సమస్య, దాన్నుంచి పుట్టే హాస్యం వంటి అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంది. నవంబర్ 7న సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చాలావరకు విడుదలైంది. టీజర్, గ్లింప్స్, టైటిల్ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'వయ్యారి వయ్యారి..' అనే లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ గీతానికి సనారే సాహిత్యం అందించగా.. యశ్వంత్ నాగ్, సింధూజ శ్రీనివాసన్ ఆలపించారు. ఈ పాటకు సురేశ్ బొబ్బిలి సమకూర్చిన బాణీ శ్రోతల్ని ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ లిరికల్ వీడియో చూస్తుంటే హీరోహీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, లవ్ ట్రాక్ సినిమాలో హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది.




## చిరంజీవి కౌబాయ్ మూవీ 'కొదమసింహం' రీ రిలీజ్..



మెగాస్టార్ చిరంజీవి కెరీర్ లో సక్సెస్, జానర్ పరంగా చూస్తే ఒక ప్రత్యేకమైనదిగా "కొదమసింహం" సినిమాను చెప్పుకోవచ్చు. చిరంజీవి నటించిన ఒకే ఒక కౌబాయ్ సినిమా ఇది. 1990, ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించిన "కొదమసింహం" సినిమాను రీ రిలీజ్ కు రెడీ చేస్తున్నారు చిత్ర నిర్మాతలు. నవంబర్ 21వ తేదీన ఈ చిత్రాన్ని 4కే కన్వర్షన్, 5.1 డిజిటల్ సౌండింగ్ తో సరికొత్తగా రీ రిలీజ్ చేయబోతున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా రమా ఫిలింస్ అధినేత కైకాల నాగేశ్వర రావు ఈ ప్రకటన చేశారు.మెగాస్టార్ చిరంజీవి కౌబాయ్ గా నటించి ప్రేక్షకుల్ని అలరించిన "కొదమసింహం" సినిమాలో రాజ్ కోటి మ్యూజిక్, మోహన్ బాబు కామెడీ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. కె. మురళీమోహన రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాధ, సోనం, వాణీ విశ్వనాథ్ హీరోయిన్స్ గా నటించారు. "కొదమసింహం" ప్రేక్షకుల్ని మరోసారి ఎంటర్ టైన్ చేసేందుకు రాబోతోంది.



## శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్నా

ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పీవీసీయూ) నుంచి వచ్చిన తొలిచిత్రం 'హనుమాన్'. ఇది పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. దీంతో పీవీసీయూ రూపొందిస్తున్న తాజాచిత్రం 'మహాకాళి'పై అన్నివర్గాల ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఆర్‌కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై రివాజ్ రమేశ్ దుగ్గల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంత్‌వర్మ క్రియేటర్, షోరన్నర్‌గా వ్యవహరిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఫీమేల్ సూపర్ హీరో మూవీగా రూపొందుంతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటోంది. ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తి కాగా, డిసెంబర్ నాటికి మొత్తం షూటింగ్ ముగించేలా టీమ్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఛావా'లో ఔరంగజేబుగా ఆకట్టుకున్న బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా 'మహాకాళి'లో కీలక పాత్ర పోషిస్తున్నారు.